International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.4, Issue-12(2), December, 2017
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

# స్త్రీవాదం - స్వేచ్ఛా ఉద్యమం

- ధరావత్ రామి Email: ramidharavath@gmail.com
Cell: 9052509554

మానవ సమాజంలో దాదాపు సగంమంది స్త్రీలే. అయితే ప్రపంచవ్యాప్తంగా స్త్రీలు సాంఘిక ఆర్థిక, విద్యాత్మక, రాజకీయ, నైతిక సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. అన్ని వర్గాలకు చెందిన స్త్రీలకూ ఏవో సమస్యల ఉండనే ఉన్నాయి. అన్ని సమస్యల్లో కొంత వరకైనా పురుషాధిక్యం కన్పిస్తూనే ఉంది.

మానవ హక్కుల కోసం, సమానత్వం కోసం స్త్రీ పోరాటాలు నిర్వహించింది. ఈ మతం ఆ మతం అని లేకుండా అన్ని మతాలు స్త్రీని ఏదో ఒక విధంగా వంచిస్తూ ఉన్నాయి. స్త్రీకి సంబంధించినంతవరకు వివాహం, కుటుంబం, ఆర్థిక స్వాతంత్ర్యం, సాంఘీక సంబంధాలు మొదలైన విషయాలను గురించి స్త్రీవాదం చర్చించడం మొదలు పెట్టింది స్త్రీల సమస్యల్ని కేవలం తాత్కాలిక సమస్యలుగా పరిగణించకుండా స్త్రీ చైతన్యాన్ని దృష్టిలో ఉంచుకొని మౌలిక ప్రశ్నల్ని రేకెత్తించేట్లుగా స్త్రీవాదోద్యమం రూపుదాల్చింది. కుటుంబంలోను, సమాజంలోను పురుషాధిక్యాన్ని ప్రశ్నించడం, సమాజంలో స్త్రీస్థానాన్ని విమర్శనాత్మకంగా, విశ్లేషణాత్మకంగా పరిశీలించడం, సమాజంలో స్త్రీ స్థానాన్ని నిర్దేశిస్తూ ఆర్థిక, రాజకీయ, నైతిక రంగాలలో మౌలికమైన మార్పుల్ని కోరడం స్త్రీ వాదం ధ్యేయంగా భావించవచ్చు.

స్త్రీవాదం పురుషాధిక్యం పై యుద్ధం ప్రకటిస్తుంది. కాని పురుషుల పై కాదు పితృస్వామ్య వ్యవస్థలో భాగంగా వికాసం చెందుతూ వచ్చిన పురుషాధిక్యాన్ని ప్రశ్నించడంతో ఊరుకోకుండా దాన్ని పెకలించడానికి స్త్రీ వాదం ప్రయత్నిస్తుంది. స్త్రీని స్త్రీ దృష్టితో చూడడమన్నది స్త్రీ వాదంలో ముఖ్యమైన అంశం. సాహిత్యం, సంస్కృతి, వివాహం, కుటుంబం, సాంఘిక సంబంధాలు మొదలైన వాటినన్నిటినీ సమాజం పురుష దృష్టితోనే వచ్చారు. స్త్రీలు రాసినవి కూడా పురుష సమాజం సృష్టించిన లక్షణాలు, సాహిత్య మీమాంస, విశ్లేషణా విధానాలను అనుసరించేవే. స్త్రీవాదమన్నది ఒక సిద్ధాంత రూపన దాటిన తర్వాతనే స్త్రీలైనా పురుషులైనా విభిన్నంగా ఆలోచించడం పురుషులైనా విశ్లేషణా విధానాలను అలవరచుకున్నారు.

1980 నుండి తెలుగు మహిళ ఆలోచనా విధానంలో మార్పు వచ్చింది. అంతకుముందు రచయిత్రులుగా లబ్ధప్రతిష్ఠులయిన వారు కొన్ని వందల మంది ఉన్నారు. అయితే స్త్రీల ఆలోచనలను స్త్రీల పరంగానే అన్వయించుకొని స్త్రీ భావ స్వాతంత్ర్యాన్ని సమర్థిస్తూ స్త్రీ వాదాన్ని బలపరిచినవారు 1980 తర్వాత ఎక్కువమంది కనిపిస్తున్నారు. అంతకుముందు అలాంటి భావజాలం ఎక్కడో విరాళంగా కనిపించేది. 20 వ శతాబ్ది ప్రారంభంలో పురుషాధిపత్యాన్ని నిర్ద్వంద్వంగా వ్యతిరేకిస్తూ రాసిన కవయిత్రిగా అత్మూరి అన్నపూర్ణమ్మని చెప్పుకోవచ్చు. ఆవిడ కుమారసుగుణ బోధిని శతకంలో ఇలాంటి పద్యాలు రాసింది.

'నీసతియె నీకు మిత్రము
నీ సతియె నీకు తోడు నిజముగ సుమ్మీ
రోసమున సతిని దూరిన
మోసము నీ సౌఖ్యమునకు ముందు కుమారా'

అయితే ఇది ఒక అపవాదం మాత్రమే. 1950-80 మధ్యలో రచయిత్రిలుగా విజృంభించిన వారు కూడా స్త్రీ వాద రచనల్ని చేపట్టడం అరుదుగానే కనిపిస్తుంది. ఆనాడు ఇతరులకు భిన్నంగా రాసిన వారిలో లత, రంగనాయకమ్మ, మాదిరెడ్డి సులోచన, వాసిరెడ్డి సీతాదేవి, ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ, సీ. వేదావతి, నాయని కృష్ణకుమారి, శీలా సుభద్రాదేవి, కోలకలూరి స్వరూపరాణి, పచ్చిగోళ్ళ సుధ మొదలైన వారిని పేర్కొనవచ్చు.

స్త్రీవాద కవిత్వం ఆవిర్భవించిన తొలి దశలో స్త్రీ చైతన్యాన్ని రేకెత్తించడమే ప్రధాన ఆశయంగా ఉండేది. సమాజంలో స్త్రీ స్థానాన్ని కూడా విశ్లేషిస్తూ రాయండం కనిపిస్తుంది. రేవతీ దేవి, ఈశ్వరి, సావిత్రి మొదలైనవారు స్త్రీవాద కవిత్వానికి పునాదులు వేశారు. గొంతుకు విప్పగాను మహిళ వైపు ఆశ్చర్యంగా చూసేవారు. కాని సానుభూతితో చూసేవారు. కరువయ్యారని రేవతీదేవి 'మూగవోయిన గొంతు' లో బాధపడ్డారు.

ఇన్నాళ్ళు గలగలా మాట్లాడితే
నే చెప్పాల్సిందేమి లేనందున
నేనేం చెప్పిన విన్నారు
ఇప్పుడేమో నాకు
చెప్పాల్సిందేదో ఉండి.......
మాట్లాడబోతే
ఎవరు వినిపించుకోరు
అందుకో మరెందుకో
ఈ గొంతు మూగవోయింది.

తొలితరం రచయిత్రిలలో సావిత్రి. విమల శక్తివంతమైన కవిత్వాన్నందించారు. 1984 లో సావిత్రి రాసిన 'బంది పోట్లు' కవిత స్త్రీ వాద కవిత్వం ఏ దిక్కులో పయనించాలో నిర్దేశించింది. పురుషాధిక్యాన్ని సూటిగా స్పష్టంగా చెప్పక తప్పదని సావిత్రి భావించింది.

'పాఠం ఒప్పచెప్పకపోతే పెళ్ళిచేస్తా'నని
పంతులుగారన్నప్పుడే భయమేసింది

‘ఆఫీసులో నా మొగుడున్నాడు
అన్నయ్య అన్నప్పుడే అనుమానమేసింది
అవసరమొచ్చినా సెలవివ్వడని
‘వాడికేం మగమహారాజ’ని
అడా, మగా వాగినప్పుడే అర్థమైపోయింది
‘పెళ్ళంటే పెద్ద శిక్ష’ అని
ముగుడంటే స్వేచ్ఛా భక్షకుడని
మేం పాలిచ్చి పెంచిన జనంలో సగమే
మమ్మల్ని విభజించి పాలిస్తోందని”

సంకోచం లేకుండా చెప్పడం, చెప్పేదాన్ని సూటిగా చెప్పడం. స్త్రీగా చెప్పడం లాంటి లక్షణాలను సావిత్రి తమ కవితల్లో తీసుకువచ్చింది.

స్త్రీకి సంబంధించిన ముగ్ధ భావాలను, తరతరాల ఒత్తిడికి ప్రతి స్పందనగా వచ్చిన ఆక్రోషాన్ని సమానంగా ప్రతిబింబించిన కవయిత్రి.

జయప్రభ ఆధునిక తెలుగు కవిత్వానికి కొత్త వస్తువుల్ని ఇచ్చిందామె. ముఖ్యంగా మగ చూపులు మహిళను ఎంతగా బాధపెడతాయో ఒక మహిళగా ఆలోచించి ‘చూపులు’ రాశిందావిడ.

‘కళ్ళకే కాదు
ఈ దేశంలోని ఆడదానికి
వళ్ళంతా ముళ్ళుండే రోజు
ఎప్పుడొస్తుందా’ అని ఎదురుచూస్తుందా కవయిత్రి

జయప్రభ ‘పైట తగలెయ్యండి’ అన్న నినాదం వెనక ఉన్న బాధను అర్థం చేసుకోవాలి. ‘నన్ను అబలని చేసిన పితృస్వామ్యపు అదృశ్యహస్తం పైట’ అంటుందావిడ.

స్త్రీ వాద రచియిత్రిలు తెలుగు కవిత్వానికి కేవలం కొత్త కవిత్వాన్ని, వస్తువులను, అభివ్యక్తుల్ని ఇవ్వడమే కాకుండా కొత్త భావజాలాన్ని ఇచ్చారు. స్త్రీలు మాత్రమే రాయగలిగిన కొన్ని కవితల్ని వారు రచించారు. వంటిల్లు, చూపులు, పైటని తగలెయ్యాలి లాంటివి స్త్రీలు మాత్రమే రాయగలరు. ఇలాంటి అనుభవ సాంద్రతను తమ కవితల్లో చూపించిన మరో రచయిత్రి కొండేపుడి నిర్మల. ఓణిని గురించి రాస్తూ ఆవిడ. పాటిబండ్ల రజని ‘అభార్షన్ స్టేట్‌మెంట్’ లో....

‘పాలింకి పోవాడానికున్నట్లు
మనసింకి పోవాడానికున్నట్లు

మాత్రలుంటే ఎంత బావుండుననుకుంటుంది.

స్వచ్ఛమైన బాల్యం, అమాయకత్వం, మాతృప్రేమ, మాతృత్వం లాంటివి స్త్రీ వాద కవిత్వంలో ఆవిష్కృతులయ్యాయి.

'ఎవరి ఆధిక్యమూ వద్దు....
వాళ్ళకే తెలియని అస్పష్ట బహిష్కరణల మధ్య
నేను ఈ యుగం ముందు నిలబడి
మాతృత్వాన్ని ఆవిష్కరిస్తున్నాను' అంటుంది మహజబిన్.

ఇలా స్త్రీ వాద రచయిత్రిలు తమకు సంబంధించిన, తమకు అనిపించిన, తాము ప్రతిఘటించిన ప్రతి విషయాన్ని కవిత్వంగా మలిచారు.

స్త్రీ వాద రచయిత్రిలు కవిత్వాన్ని అత్యంత శక్తిమంతమైన మాధ్యమంగా ఎంపిక చేసుకున్న నవల, కథానిక లాంటి ప్రక్రియల్లో కూడా స్త్రీని గురించిన భావాలన్ని స్త్రీలే వ్యక్తీకరిచడంలో విశేషం కనిపిస్తుంది. స్త్రీని కేంద్రంగా చేసుకొని స్వేచ్ఛను ముఖ్య విషయంగా గ్రహించిన నవలల్ని కథానికల్ని రచించిన చలం తెలుగు ముఖ్య విషయంగా మహిళకు స్ఫూర్తినిచ్చాడు.

స్త్రీలు రచించిన తెలుగు నవలల్ని పరిశీలిస్తే ప్రారంభకాలంలో సర్దుకుపోయే మనస్తత్వం, తర్వాతి కాలంలో ఆలోచించే మనస్తత్వం, అటు తర్వాతి కాలంలో తిరగబడే మనస్తత్వం వ్యక్తమయినట్లు కనిపిస్తుంది. 'రంగనాయకమ్మ లాంటి వారు స్త్రీలను జాగృతం చేసే రచనలు చేశారు. లోకంలో స్త్రీ కూడా అస్తిత్వం కలదని, సాంఘిక బాధ్యత కలదని, స్వేచ్ఛ ఆమె జన్మ హక్కుని ప్రతిపాదించిన రచయిత్రి రంగనాయకమ్మ స్త్రీవాద కథను కూడా ఊపునిచ్చిన రచయిత్రి ఓల్గా కవిత్వం, నవల, కథ అనే మూడు ప్రక్రియల్లోనూ ఓల్గా సిద్ధహస్తురాలని నిరూపించుకొంది. స్త్రీ వాద కథ స్త్రీపురుష సంబంధాలను, మాతృత్వానికి స్త్రీకి సమాజంలో ఉన్న స్థానం కథనం ద్వారా చిత్రించడానికి ప్రయత్నించింది.

**<u>ఆధార గ్రంథాలు:</u>**

1) స్త్రీవాదం - ఆచార్య కాత్యాయనీ విద్మహే - పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం డిసెంబర్ - 2012

2) తెలుగు సాహిత్య చరిత్ర - డా॥ ద్వా.నా. శాస్త్రి

3) తెలుగు భాషాభివృద్ధి - ఆర్. దేవనారాయణ - 2014

4) కదంబం, తెలుగు సాహిత్య ప్రక్రియలు - రూపాలు - మూసీ సాహిత్య సంచిక - 2014 డిసెంబర్